క్లుప్తంగా

బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయండి..


మాట్లాడుతున్న దేవీప్రసన్న

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్నట్లు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న తెలిపారు. చుంచుపల్లి మండలం విద్యానగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడారు. 22న పాల్వంచ మండలంలో, 23న పాల్వంచ పట్టణంలో, 24న లక్ష్మీదేవిపల్లి మండలంలో, 25న కొత్తగూడెంలో, 26న చుంచుపల్లి మండలంలో జరిగే వేడుకలకు స్థానిక మహిళలు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో హైమవతి, కొల్లు పద్మ, రమాదేవి, సంధ్య, రాజ్యలక్ష్మి, భవాని, అరుణ, రంగమ్మ, వెంకటరమణ, రేవతి పాల్గొన్నారు.

ఎస్‌ఐలకు సన్మానం


ఎస్‌ఐలను సన్మానిస్తున్న గ్రామస్తులు

టేకులపల్లి: టేకులపల్లి సర్కిల్ బోడు పోలీసు స్టేషన్ ఎస్‌ఐగా విధులు నిర్వహించిన పొడిశెట్టి శ్రీకాంత్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇల్లెందులో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న పోలిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి బోడు పోలీసు స్టేషన్‌కు నూతన ఎస్‌ఐగా విధుల్లో చేరారు. ఈ మేరకు ఆదివారం బోడు గ్రామస్తులు, యూత్ సభ్యులు శ్రీకాంత్‌కు వీడ్కోలు, శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ శాలువాలు కప్పి సన్మానించారు. తేరాల రమేష్‌బాబు, ఇర్ప సమ్మయ్య, వాంకుడోత్ వెంకటరాములు, సల్లూరి నారాయణ, మీనుగు జనార్దన్, పాడెం సతీష్ కుమార్, అన్నారపు సుధీర్, మాడె రామకృష్ణ, మీనుగు సాయికుమార్ పాల్గొన్నారు.

శివాలయంలో సీఐ పూజలు


శ్రీలక్ష్మిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

జూలూరుపాడు: పాపకొల్లు శ్రీ ఉమాసోమలింగేశ్వర ఆలయాన్ని జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి ఆదివారం సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్న ఆమె అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఐను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పూసాల శ్రీనివాసాచారి, యాసా వెంకటలాలయ్య, కొదుమూరి శ్రీనివాసరావు, కూసుమంచి శ్రీను, ముళ్లపాటి వెంకటి, సట్టు నరసింహారావు, పూజారులు ఓంకారా చారి, నేరేళ్లకుంట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్రైవర్ల సమ్మె


మాట్లాడుతున్న యాకుబ్‌షావలీ

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలో పని చేస్తున్న 80 మంది డ్రైవర్లు సమ్మె తలపెట్టినట్లు టీయూసీఐ నాయకులు యాకుబ్‌షావలీ, పాయం వెంకన్న అన్నారు. ఆదివారం ఇల్లెందులో మాట్లాడుతూ.. కేటీసీ, జేకే ఓసీ, ఇల్లెందు జీఎం ఆఫీస్ తదితర డిపార్ట్‌మెంట్లలో పనిచేసే డ్రైవర్ల అకౌంట్లలో డబ్బులు జమ చేయకపోవటం వల్ల ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయమై సమ్మెకు దిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, రాజేష్, వెంకన్న, గోపి, ఊట్ల రాజేష్, శివ, మహేష్, వెంకట్, ప్రసాద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం


మాట్లాడుతున్న శ్రీను

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి మహిళా కళాశాల డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో వారం రోజులు నిర్వహించనున్న శీతాకాల శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రెడ్డి శ్రీను మాట్లాడుతూ జాతీయ సేవా శిబిరానికి తమ గ్రామాన్ని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.ఆశాజ్యోతి, జి.సునీత, ఆర్.కృష్ణవేణి, స్థానికులు పాల్గొన్నారు.


పాల్వంచరూరల్: యానంబైల్ గ్రామంలో బతుకమ్మలతో కూడలికి చేరుకున్న మహిళలు


కొత్తగూడెంటౌన్: బతుకమ్మలతో మహిళలు


టేకులపల్లి: బతుకమ్మ ఆడేందుకు ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ఒక్కేసి పువ్వేసి.. చందమామ




ఇల్లెందు: అంబజార్‌లో బతుకమ్మతో మహిళ

ఎంగిలిపూలతో బతుకమ్మ వేడుకలు ప్రారంభం ● ఆడిపాడిన చిన్నారులు, మహిళలు

తొమ్మిది రోజులు జరగనున్న బతుకమ్మ వేడుకలు ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణాలు గ్రామాల కూడళ్లలో మహిళలు, యువతులు, చిన్నారులు అందంగా పేర్చిన బతుకమ్మలతో చేరారు. రాత్రిపొద్దుపోయే వరకు ఒక్కేసి పువ్వేసి చందమామ.., బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడిపాడి సమీపంలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


పాల్వంచరూరల్: యానంబైల్‌లో..


ఇల్లెందురూరల్: వర్షంలో బతుకమ్మ ఆడేందుకు గొడుగులతో వచ్చిన మహిళలు


టేకులపల్లి బస్టాండ్ సెంటర్‌లో ...


పాల్వంచరూరల్: రెడ్డిగూడెంలో...


ఇల్లెందురూరల్: రామాలయంలో


జూలూరుపాడు: వెంగన్నపాలెం టీచర్స్ కాలనీలో..


ఇల్లెందు: రామాలయంలో...


పాల్వంచరూరల్: కిన్నెరసానిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పాల్వంచ: బాపూజీ నగర్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు


టేకులపల్లి రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

మహిళలందరికీ చీరలు అందించాలి

సింగరేణి(కొత్తగూడెం): స్వయం సహాయక సంఘాల సభ్యులకే కాక మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని సీపీఐ నాయకురాలు మునిగడప పద్మ కోరారు. అరవై ఏళ్లు దాటిన వారిని సంఘాల నుంచి తప్పించగా, చాలామంది సంఘాల్లో లేరని తెలిపారు. ఈమేరకు గతంలో మాదిరిగా మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ఆమె ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

తొలిరోజు నిరాశ చెందిన ఆడబిడ్డలు

టేకులపల్లి: తెలంగాణ అంటేనే బతుకమ్మ పండుగ. ఆడబిడ్డలు సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఆటపాటలతో సందడి చేసే వేడుక. ఈ వేడుకకు టేకులపల్లి మండల కేంద్రంలో తొలిరోజే ఆడబిడ్డలు నిరాశ చెందారు. దశాబ్దాలుగా రెండు గ్రామ పంచాయతీల పరిధిలోని టేకులపల్లి రామాలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు సంయుక్తంగా బతుకమ్మ కోసం భారీగా ఏర్పాట్లు చేసేవారు. ముందు రోజే రామాలయం ఎదురుగా ఉన్న స్థలంలో చదును చేసి మొరం పోయించి బ్లీచింగ్ చల్లడం, ముగ్గు పోయడం, బతుకమ్మ ఘాట్ శుభ్రం చేయడం, విద్యుత్ దీపాలు ఏర్పాటు ఉండేది. ఈసారి అవన్నీ జరగలేదు. బతుకమ్మ ఘాట్ మెట్లు, వాగు వద్ద శుభ్రం చేశారు. ఆలయం ఎదురుగా చదును చేయలేదు, తోరణాలు లేవు. వేడుకకు తగ్గట్టు విద్యుత్ దీపాలు లేవు. దీంతో బతుకమ్మ స్థలం ఏర్పాట్ల లేమితో బోసిపోయింది. ఆలయం లోపల అసంతృప్తితో ఆడబిడ్డలు ఎంగిలిపూల బతుకమ్మ ఆడారు. నిధులు లేకపోవడం వల్లనే గతంలో మాదిరిగా ఏర్పాట్లు చేయలేదనే ప్రచారం జరుగుతోంది.


బోసిపోయిన బతుకమ్మ స్థలం

బతుకమ్మలను వదిలేసి భయంతో ఇళ్లకు వెళ్లిన మహిళలు..

ఇల్లెందురూరల్: ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా ఉరుములతో పెద్ద వర్షం కురిసింది. ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను జరుపుకునేందుకు మహిళలు ఇళ్లలో బతుకమ్మలను అందంగా పేర్చారు. కానీ బయటకు రాలేకపోయారు. కొమరారం గ్రామంలో మహిళలు వర్షంలోనూ శ్రీకృష్ణుని ఆలయానికి చేరుకొని బతుకమ్మ ఆడేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంతలోనే ఆలయానికి సమీపంలో పిడుగు పడడంతో మహిళలు బతుకమ్మలను అక్కడే వదిలేసి భయంతో ఇళ్లకు వెళ్లిపోయారు. మరికొన్ని గ్రామాలలో మహిళలు భారీ వర్షంలోనూ గొడుగులతో బతుకమ్మ ఆడిపాడారు.

పండుగ పూటా పస్తులేనా?

టేకులపల్లి: దసరా పండుగకు కూడా గ్రామ పంచాయతీ కార్మికులు పస్తులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాకుల ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో ప్రాముఖ్యత కలిగిన పండుగలలో ఒకటైన దసరా పండుగను తెలంగాణ ప్రజలు, కార్మికులు, ఇతర శ్రమజీవులు ఘనంగా జరుపుకుంటారని ఇలాంటి ప్రముఖ పండుగ సమయంలో గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం గర్హనీయమని వాపోయాన్నారు. బడుగు బలహీన వర్గాల పేదలు గ్రామపంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో వీధులను శుభ్రపరుస్తూ చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి కనీసం దసరా పండుగ సందర్భంగా జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేసి వారి కుటుంబాల్లో ఆనందం నింపాలని కోరారు. ప్రభుత్వం వెంటనే వేతనాలు విడుదల చేయకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఇల్లెందు పరిరక్షణ కోసం ధర్నా


మాట్లాడుతున్న సారంగపాణి

ఇల్లెందు: బొగ్గు బావులకు పుట్టినిల్లు అయిన ఇల్లెందును పరిరక్షించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఇల్లెందు సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎన్డీ అనుబంధ సంఘం ఇఫ్టూ ప్రకటించింది. ఆదివారం ఆ సంఘం నేతలు కె.సారంగపాణి, ఎండీ రాసుద్దీన్ ఇల్లెందులోని 24 ఏరియా, జేకే, సివిల్, మున్సిపాలిటీ, హమాలీ కార్మికుల అడ్డా మీద జరిగిన సభల్లో మాట్లాడారు. నాడు 20 బొగ్గు బావులు, 25 వేల మంది కార్మికులతో కళకళలాడిన ఇల్లెందు నేడు 550 మందికి దిగజారిందన్నారు. అలాంటి ఇల్లెందును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైల్వే సైడింగ్, సెల్ పికింగ్, బెల్ట్ క్లీనింగ్, కాటా, హౌజింగ్, ట్రాన్స్‌పోర్టు, కోల్ లారీలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని తెలిపారు. ఇల్లెందును కాపాడుకునేందుకు ధర్నా నిర్వహించాలని కార్మికవర్గం కదిలి రావాలని కోరారు.

సింగరేణి ప్రధానాస్పత్రిలో వైద్యశిబిరం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని సింగరేణి మెయిన్ ఆస్పత్రిలో ఆదివారం సూపర్ స్పెషాలిటీ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ క్యాంప్‌లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మొత్తం 234 మంది హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అడిషనల్ సీఎంఓ ఉష, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పీబీ.అవినాష్ పాల్గొన్నారు.

ఎదురుచూపులు..

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ఆస్పత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరం నిర్వహించగా.. వైద్యనిపుణుల రాక చాలా ఆలస్యం జరగడంతో ఉద్యోగులు ఎదురుచూడాల్సి వచ్చింది. ఉదయం 8గంటలకు రావాల్సిన వైద్యులు మధ్యాహ్నం తర్వాత రావడం.. వైద్యం కోసం వచ్చిన వారికి యాజమాన్యం టీ, టిఫిన్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బంది పడ్డారు. ఇకనైనా యాజమాన్యం 15రోజులకోసారి కాకుండా ప్రతీవారం ప్రత్యేక వైద్యనిపుణులతో శిబిరాలు ఏర్పాటు చేయించాలని కార్మికులు కోరుతున్నారు.

సవరించండి..

కొత్తగూడెంఅర్బన్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకానికి దరఖాస్తు చేసుకునే ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో తప్పులను వెంటనే సరిచేయాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ.యాకూబ్‌పాషా ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో 45–55 సంవత్సరాల మహిళలకు మాత్రమే అర్హత చూపిస్తూ దరఖాస్తులను తిరస్కరిస్తోందని తెలిపారు.

అమావాస్య సందర్భంగా అన్నదానం

పాల్వంచ: పట్టణంలోని నటరాజ్ సెంటర్‌లో ఆదివారం మానవ సేవయే మాధవ సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ సుమన్, వర్తక సంఘం కన్వీనర్ చలావాది ప్రకాష్ ప్రారంభించారు. మాట్లాడుతూ సుమారు 500 మందికి ప్రతీ అమావాస్య రోజున అన్నదానం చేయాలని సంకల్పించడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో బండారు సత్యనారాయణచారి, శ్రీనివాసచారి, రామాచారి, శివన్నారాయణ, నరసింహారెడ్డి, నరసింహారావు, సత్యం, దాసరి రాజు, వైకుంఠనాథ్, బ్రహ్మారావు, వీరాచారి, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్: పెద్దల అమావాస్య (పెత్తర మాస) కార్యక్రమాన్ని మండలంలో ఆదివారం ఘనంగా ఆచరించారు. పలుచోట్ల చనిపోయిన తమ కుటుంబసభ్యులను స్మరించుకుంటూ స్థానిక ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని పిండి వంటలు, పండ్లు, బియ్యం ఫలాలను నైవేద్యంగా పెట్టారు. ధానధర్మంగా బియ్యం పంపిణీ చేశారు.

నేడు శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

ఇల్లెందు: ఇల్లెందు పట్టణంలో సోమవారం శ్రీ దేవీశరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పలు ఏరియాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారి ప్రతిమలను ప్రతిష్ఠించనున్నారు. తొలిరోజు శ్రీబాలాత్రిపుర సందరి అలంకరణలో ప్రత్యేక పూజలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందిరానగర్, అంబజార్, జేకే కాలనీ, నెంబర్–2 బస్తీ రామాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. ఇందు కోసం ఆలయ కమిటీలు మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.


జూలూరుపాడు: పాపకొల్లు ఉమాసోమలింగేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన మండపం

జూలూరుపాడు: శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. పాపకొల్లు శ్రీ ఉమాసోమలింగేశ్వర ఆలయం, శ్రీ కోటమైసమ్మతల్లి ఆలయం, కొమ్ముగూడెం శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలోను, జూలూరుపాడు, సురారం శ్రీసీతారామాలయాల్లో, వెంగన్నపాలెం, అన్నారుపాడు, మాచినేనిపేటతండా, కాకర్ల, అనంతారం, గుండెపుడి, వెంగన్నపాలెం టీచర్స్ కాలనీలలో ఆలయ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

రిజర్వేషన్ రాజ్యాంగం కల్పించిన హక్కు


అంబేద్కర్ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): లంబాడీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం లంబాడీల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలను పోస్టాఫీస్ సెంటర్‌లో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 342 క్లాజ్ 1 ప్రకారం లంబాడీలు ఎస్టీలు అన్నారు. దేశంలో లంబాడీలు రిజర్వేషన్ ఫలాలు అందక తీవ్రంగా నష్టపోతున్నట్లు చెప్పారు. గిరిజన జనాభాలో 70 శాతంగా ఉన్న లంబాడీలు విద్య, ఉద్యోగ, రాజకీయ వాటాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ప్రసాద్, బాదావత్ శాంతి, జుంకీలాల్, గోబ్రియా, లాలు, మంగీలాల్, ఎల్.శ్రీనివాస్, జీ.శ్రీను, హరియా, దేవీలాల్, హతీరాం, బాబూలాల్, గాంధీ, బోడ కృష్ణ, పంతులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

జూలూరుపాడు: చింతలతండా గ్రామ ప్రజలు ఆదివారం బోనాల పండుగ జరుపుకున్నారు. శనివారం రాత్రి గ్రామదేవతల కొర్ల కొలుపు జరిగింది. ఈ సందర్భంగా శ్రీముత్యాలమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని సామూహికంగా పూజలు చేసి, బోనాలను నైవేద్యంగా సమర్పించారు.


బోనాలతో వస్తున్న మహిళలు

ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

టేకులపల్లి: ఆదివాసీ తొమ్మిది తెగల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్‌తో ఈనెల 28న తలపెట్టిన చలో భద్రాచలం ధర్మయుద్ధం కార్యక్రమానికి ఆదివాసీలు తరలిరావాలని రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ కల్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం టేకులపల్లిలోని సమ్మక్క గద్దెల ప్రాంగణంలో ఆదివాసీ జేఏసీ నాయకుల సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. యాభై ఏళ్లుగా ఆదివాసీలు అన్నిరంగాల్లో అన్యాయానికి గురవుతున్నారని దీనికి 1976లో ఆనాటి రాజకీయ పరిస్థితుల కారణంగా సంచార జాతి కులానికి చెందిన వారిని రెండు శాతం డీనోటిఫైడ్ (డీఎన్‌టీ) రిజర్వేషన్ పేరుతో కేవలం విద్యారంగానికి పరిమితం చేస్తూ జీఓ నంబర్ 149ని ఆనాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 1978లో జారీ చేసిందని పేర్కొన్నారు.

పార్లమెంటరీ ప్రక్రియలు ఆర్టికల్ 342 ప్రకారం నిర్వహించకుండా, ఆంత్రోపాలజీ రిపోర్టు, కమిషన్ ఏర్పాటు చేయకుండా ఏకపక్షంగా అధికార బలప్రయోగంతో లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం దారుణమన్నారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం అన్ని ఆదివాసీ సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరెం పాపారావు, గొగ్గెల రామస్వామి, చింత శాంతకుమారి, ఇర్ప లక్ష్మీనారాయణ, ఊకే రామకృష్ణ, ఈసాల ఉపేంద్రబాబు, ఎదళ్లపల్లి బాబు, ఈసాల రవీందర్, అబ్బయ్య పాల్గొన్నారు.